## టిఎం రమేష్ మాదిగను స్వగృహంలో కలిసిన వైసిపి నాయకులు



**తుగ్గలి, డిసెంబరు 7,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బొందిమడుగుల పంచాయతీ మజార గ్రామం లింగనేని దొడ్డి గ్రామంలో గద్దవాలిన గౌతమి ముని రంగస్వామి,రంగనాథ స్వామి రథోత్సవ మహోత్సవముకు స్వామి వారిని దర్శించుకుని అదేమార్గం నుండి వస్తున్న తరుణంలో తుగ్గలి జడ్‌పిటిసి పులికొండ నాయక్,వైసిపి సీనియర్ నాయకులు నునుసరాల గోపాల్‌రెడ్డిలు బొందిమడుల టిఎం రమేష్ స్వగృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి కుటుంబ యోగక్షేమాలు తెలుసుకుని ఆత్మీయంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మద్దిలేటి మాదిగ,బాట తాండ సర్పంచ్ తనయుడు,రామ్ నాయక్,ఎస్‌టి సంఘం నాయకులు అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో ఉమ్మడి జిల్లాల క్రీడాకారులకు పతకాలు




**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో నంద్యాల, కర్నూలు ఉమ్మడి జిల్లాల క్రీడకారులకు పతకాలు సాధించారు. జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్వర్యంలో కాకినాడ జిల్లా కేంద్రం జడ్పి కళ్యాణమండపంలో ఈనెల 4,5,6 తేదిలో నిర్వహించిన 8వ ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రసా ్థయి అంతర్‌జిల్లాల క్యాడేట్ అండర్-17 ఛాంపియన్‌షిప్ 9వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి అంతర్‌జిల్లాల ఛాంపియన్‌షిప్ బాలబాలికల ఫెన్సింగ్ పోటీలలో నంద్యాల, కర్నూలు జిల్లాలకు చెందిన క్రీడాకారులకు వ్యక్తిగత విభాగాల్లో, గ్రూప్ విభాగాల్లో పతకాలు సాధించారు. వ్యక్తిగత విభాగాల్లో అండర్-14 సేబర్ బాలుర విభాగంలో చరణ్ జిత్ గోల్డ్‌మెడల్, బాలికల ఫోయిల్ విభాగంలో శిశిరగ్రేస్ సిల్వర్ మెడల్, అండర్-18 కెడెట్ ఫోయిల్ విభాగంలో ఫణింద్ర, గోల్డ్‌మెడల్, సేబర్ మోత్విక సిల్వర్ మెడల్ సాధించారు. అదేవిధంగా గ్రూప్ ఇప్పి ఫోయిల్, సెబర్‌క్రీడా అంశాలలో నిర్వహించిన గ్రూప్ పోటీలలో మహిజిత్ అండర్-18 ఫోయిల్‌లో బ్రాంజ్ మెడల్, అండర్-14 ఫోయిల్‌లో శిరీష్ కారుణ్య సిల్వర్ మెడల్ సాధించారు. ఈపోటీల్లో నాలుగు స్థానాలు పొందిన క్రీడాకారులు 13 నుంచి 16వ తేదిలలో కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్‌లో నిర్వహించే జాతీయ స్థాయి ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని ఏపి ఫెన్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి కృష్ణమోహన్ తెలిపారు.

## సీమగర్జనపై విమర్శలు చేయడం తగదు

– వైసీపీ రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి



**ఆదోనిలీగల్, డిశంబర్07, ప్రభాతవార్త ;** ఈనెల 5వ తేదీన కర్నూలులో జరిగిన సీమగర్జన భారీగా విజయవంతమవడం జరిగిందని, ఆ విషయాన్ని చూసి కొందరు వ్యంగ్యంగా విమర్శలు చేయడం తగదని వైసీపీ రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి ఎస్.గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. కర్నూలులో జరిగిన సీమగర్జనకు భారీ స్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా సంఘాలు, జేఏసీ నేతలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేశారన్నారు. బుధవారం ఆదోని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్నూలులో న్యాయరాజధాని కోసం కర్నూలు, కడప, అనంత పురం, నంద్యాల జిల్లాల నుంచి అధిక సంఖ్యలో జనం తరలివచ్చి విజయవం తం చేశారన్నారు. సీమగర్జన విజయవంతానికి కృషి చేసిన ప్రతిఒక్కరికీ పేరుపేరున పార్టీ ఆధ్వర్యంలో ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని చూసి కొందరు జీర్ణియించుకోలేక లేనిపోని విమర్శలు చేయడం సబబు కాదన్నారు. సీఎం పరిపాలనను రాష్ట్ర ప్రజలు ఇష్టపడుతున్నారన్నారు. ప్రజల మద్దతు ఎల్లప్పుడూ వైసీపీకే ఉంటుందని చెప్పారు.

## జిల్లాస్థాయి పోటీల్లో తెర్నేకల్ విద్యార్థి ప్రతిభ



**దేవనకొండ,డిసెంబరు 7,ప్రభాతవార్త :** కర్నూలు ఔట్‌డోర్ స్టేడియంలో ఈ నెల 6న హాకీ అండర్-14,అండర్-17 పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో తెర్నేకల్ జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. వారిలో 10వ తరగతి విద్యార్థులు పి బాబు,బి శివాజీలు అండర్-17లో ఎంపికయ్యారు. అలాగే 8వ తరగతి విద్యార్థి ఎం ఉదయ్‌కుమార్ అండర్-14విభాగంలో ఎంపికయ్యాడు. ఈ విజయాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల హెచ్‌ఎం వి ప్రశాంతి,ఎస్‌ఎంసి చైర్మన్ వెంకప్ప,సర్పంచ్ అరుణ్‌కు మార్,ఎంపిపి లక్ష్మీదేవి,పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు హేమకుమార్, క్రిష్ణమూర్తి,మహబూబ్ భాష,ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర బృందం,వ్యాయామ ఉపాధ్యాఉలు హుసేన్‌భాను,గ్రామపెద్దలు అభినందనలు తెలిపారు.

## ఓ హోటల్‌లో బల్లి కలకలం

**నంద్యాల క్రైం, డిసెంబరు 7, ప్రభాతవార్త:** నంద్యాల సంజీ వనగర్‌లోని టూరిస్టు హోటల్‌లో బల్లి కలకలం రేపింది. ఆ హోటల్‌లో టిఫిన్ చేస్తామనుకున్న కుటుంబం సాంబారుతో సహా బల్లిని వడ్డించారు. ఇడ్లిలో బల్లిని చూసిన కస్టమర్లు ఒక్కసారిగా అవాక్కు అయ్యారు. హోటల్ యాజమాన్యాన్ని సాంబారులో బల్లిపడిందని యాజమా న్యాన్ని ప్రశ్నించారు. యాజమాన్యం బల్లియే కదా సర్దుకుపోమ్మని చెప్పడంతో కస్టమర్లకు అందోళనకు దిగారు. ఒకరిపై ఒకరు వాగ్వివాదం చేసుకున్నారు. హోటల్ యాజమాన్యం నిర్లక్ష్య విషయంతో హోటల్‌లో రచ్చరచ్చగా మారింది. చిలికి చిలికి గాలివానలా మారింది. హోటల్‌ను తక్షణమే అధికారులు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలి



ప్రసంగిస్తున్న జెడ్పీటిసి పుల్యాల దివ్య

**పగిడ్యాల, డిశంబరు 7,ప్రభాతవార్త :** ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో మండల అభివృద్ధి కోసం కృషిచేయాలనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఎంపిపి మండ్ల మల్లేశ్వరి అధ్యక్షతన మండల సర్వసభ్యసమావేశం జరిగింది. ఈసందర్భంగా జెడ్పీటిసి పుల్యాల దివ్య మాట్లాడుతూ మండల సర్వసభ్యసమావేశానికి సర్పంచ్‌లు,ఎంపిటీసిలు హాజరైతే ఏమైన సమస్యలను వుంటే సమావేశం దృష్టికితెస్తే పరిష్కారం దొరుకుతుందనీ, సమావేశానికి గైర్హాజరు కారాదనీ తప్పనిసరిగా హాజరుకావలసిన బాద్యత ఎంతైనావుందనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య అన్నారు.ఎంపిపి మండ్ల మల్లేశ్వరి మాట్లాడుతూ మండల సర్వసభ్యసమావేశానికి మండల స్థాయి అధికారులు అయా శాఖలకు చెందిన నివేధికలు సమావేశానికి ముందుగా తమకు అందజేయాలనీ అదికారులకు ఎంపిపి మండ్లమల్లేశ్వరి సూచిం చారు. పగిడ్యాలలో దోమల బెడదతో ఇబ్బందులకు గురవుతున్నామనీ వాటి నివారణకు తగిన చర్యలుతీసుకోవాలనీ ఎంపిటిసి పగడం గోపాల్ అన్నారు. స్పందించిన ఈఓఆర్‌డి పుల్లయ్య తప్పనిసరిగా గ్రామంలోని పురవీదుల్లో పాగింగ్ మిషన్‌ద్వారా దోమల నివారణకు చర్యలుతీసుకుం టామనీ సమాధానం ఇచ్చారు. ఎంఈఓ సుభాన్ మాట్లాడుతూ 8వతరగతి చదువుతున్న విద్యార్లుకు ట్యాబ్‌లను ప్రభుత్వం అందజేయడం జరిగిందనీ, కావున విద్యార్థులకు సెల్ తప్పనిసరిగా వుండాలనీ విద్యార్థుల తల్లిదండ్రులు సెల్ ఇప్పించవలసిందనీ, గతంలో సెల్ వల్ల సెడిపోతారనీ భావన వుండేదనీ సెల్‌లో ప్రపంచాన్నిచూడవచ్చనీ, ఇప్పుడు వాటికి స్వత్తిపలకాలనీ ఎంఈఓ సుభాన్ అన్నారు. ప్రాతకోట పశువైద్యాధికారి సుమన్ మాట్లాడుతూ పగిడ్యాల, ప్రాతకోట పగిడ్యాల పశువైద్యశాలలకు విదులు నిర్వహించడం ఇబ్బందిగా వుందనీ, అవులకు ఎద్దులకు లంపిస్కీన్ వ్యాధిసోకడంవల్ల రైతులు అందోళన చెందుతున్నారనీ విదులు నిర్వహించేందుకు ఇబ్బందిగావుందనీ, కావున పగిడ్యాలకు పశువైద్యాధికారి వుంటే బాగుంటుందనీ అన్నారు. జిల్లా అధికారుల దృష్టికితీసుకెళ్తామనీ ఎంపిపి సమాధానమిచ్చారు. నెహ్రూనగర్ సర్పంచ్ రాజేశ్వరి గ్రామ పంచాయతీలో మూర్వకొండ పేరు నెహ్రూనగర్‌గా మార్పుచేయాలనీ, రేషన్‌కార్డు, అధార్‌కార్డు, ఓటరు ఐడెంటీకార్డు, బ్యాంకు పుస్తకాలలో మూర్వకొండ వుందనీ పేరు మార్చాలనీ గ్రామ పంచాయతీలో తీర్మాణం చేశామనీ తీర్మాణం కాపీని మండల సర్వసభ్యసమావేశంలో అధికారులకు అందజేశారు. పరిశీలించి తగిన సర్యలు తీసుకుంటామనీ ఈఓ అర్‌డి పుల్లయ్య సమాధానం ఇచ్చారు. అయాశాఖలకు చెందిన అధికారులు తమ నివేధలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కోటేశ్వరమ్మ, తహశీల్దార్ భారతి, మండల ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ, ఎఇ వెంకటేశ్వర్లు, ఎంఇఓ సుభాన్, ఎఓ జ్యోతికుమార్, ఎపిఎంశ్రీనివాసులు, ఎపిఓ మద్దిలేటి, వైద్యాధికారి అనిల్‌కుమార్, సూపరింటెండెంట్ నాగరాజు, ట్రాన్‌కో ఎఇ క్రాంతికుమార్, హౌసింగ్ ఎఇజ్యోతి, సర్పంచ్‌లు పెరుమాల భాస్కర్, ప్రతాప్‌రెడ్డి, పిట్టల శేషమ్మ, ఎంపిటీసిలు గౌరమ్మ, జయంతి, కళావతి, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న ఎస్టీయు నాయకులు

**కర్నూలు విద్య, డిసెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం, రాష్ట్ర సంఘం పిలుపు మేరకు కర్నూలు జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు జరిగిన ఎస్టీయు ధర్నా కార్యక్రమంలో ధీర్ఘకాలికాలికంగా అపరిష్కృతంగా ఉన్న విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి, ప్రధాన కార్యదర్శి టికె జనార్ధన్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సి నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి దేవా ప్రసన్నరాజులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరు కార్యాలయం ముందు ఎస్టీయు జిల్లాశాఖ అధ్వర య్యంలో ఎస్ గోకారి అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు గడిచిందని నేటి ముఖ్యమంత్రి అనాటి ప్రతిపక్ష నేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో గల్లి గల్లి తిరిగి మేం అధికారంలోకి వస్తే ఒకవారంలో సిపిఎస్‌ను రద్దుచేస్తామని, ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి పిఆర్‌సి, డిఎ బకాయిలను సకాలంలోచెల్లిస్తామని హామి ఇచ్చి రాష్ట్రంలో 13 లక్షల ఉద్యోగ ఉపాధ్యాయ, కారి ్మక పెన్షనర్ల ఓట్లు గంపగుత్తగా వేయించుకొని అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాలు దాటినా సిపిఎస్‌ను రద్దుచేయకపోగా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఉపాధ్యాయులు దరఖాస్తుచేసుకున్న జడ్పి పిఎఫ్, ఏపిజి ఎల్ఐ రుణాలు, సరెండర్ లీవులు సత్వరమే మంజూరు చేయాలని, సిపి ఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలుచేయాలని వారు కోరారు. కార్యక్రమంలో అర్థిక కార్యదర్శి రామ్‌మోహన్‌రెడ్డి, సినియర్ నాయకులు రమేష్, షఫీ, బసవరాజు, నాగరాజు, వెంకటేశ్వర్లు, వీరచంద్రయదవ్, విక్టర్, నాగరాజు, రాముడు, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## మాటతప్పి, మడమతిప్పిన ముఖ్యమంత్రి గారు...

–ఉపాధ్యాయులపై కక్షసాధింపు దోరణి వీడాలి

–ఎస్టీయు రాష్ట్ర నాయకులు



కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా మోకాళ్ళతో వినూత్న నిరసన

**నంద్యాల విద్య, డిసెంబరు 7, ప్రభాతవార్త:** ఎన్నికల ముందు ఇచ్చిన హామిలు నెరవేర్చకపోగా ఉపాధ్యాయులపై కక్షసాధింపు దోరణి విడనాడాలని, ఎస్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, సహాధ్యక్షులు గోపాలకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఇక్బాల్, అదనపు కార్యదర్శి జివి ప్రసాద్‌రెడ్డి, వెంకటరామిరెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ధర్నా కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అజాంబేగ్, మౌలాలి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాటతప్పం, మడమతిప్పం అన్న ముఖ్యమంత్రి గారు పదవిలోకి రాగానే అన్నిమరిచిపోయి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సకాలంలో అమలుచేస్తు ఉద్యోగులకు రావాల్సి న పిఆర్‌సి, డిఎ, డిఆర్ అరియర్స్, సరెండర్‌లీవ్ బకాయిలు నెలల తరబడి జాప్యంచేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. నవంబరు నెల జీతాలు డిసెంబరు 8వ తేది వస్తున్నా ఉద్యోగులకు, పెన్షనర్లకు బా ్యంకు ఖాతాలో జమచేయకవపోవడం విశేషమన్నారు. పిఆర్సీ చర ్చల సందర్భంగా ప్రభుత్వ పెద్దలు 34 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పస్తామని ప్రగల్బాలు పలికి చివరికి కేవలం 4 వేల మందికి పదోన్నతులు ఇస్తున్నట్లు నటించి నేటికి ఉత్తర్వులు ఇవ్వకపోవడం విశేషమన్నారు. ఈప్రభుత్వం సాగదీయడం తప్పా ఏమి సాధించారని దుయ్యబట్టారు. ఈనెల 20వ తేదిన రాష్ట్రవ్యాప్తంగా ఎస్టీయు సంఘం అధ్వర్యంలో ఛలో విజయాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ధర్నా కార్యక్రమంలో మోకాళ్ళతో నిరసన వ్యక్తం చేశారు. సమావేశంలో రాష్ట్ర సాంకేతిక కమిటీ కన్వీనర్ నాగేంద్రకుమార్, ప్రసాద్, శ్రీనివాసులుతోపాటు నాగరాజు, రమణ, ప్రసాద్‌రావు, సుబ్బయ్య, చిన్నపురెడ్డి, వెంకటనాయక్, వెంకటేశ్వ ర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, లగిశెట్టి సుబ్బయ్య,నరసింహారావు, పాపారా యుడు, పుల్లయ్య, నారాయణరెడ్డి, రంగస్వామి, గురునాథ్, మల్లేష్, నాగేశ్వర్ నాయక్, చంద్రమౌలి, షెక్ ఉశేన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి ఫీజు దోపిడికి నియంత్రణ ఏది?

**నందా ్యల విద్య, డిసెంబరు 7, ప్రభాతవార్త:** జిల్లాలో ప్రైవేట్ కారొ ్పరేట్ పాఠశాలలు అధిక ఫీజులతో దోపిడి వ్యవస్థను అరికట్టాలని అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎస్‌ఎండి రఫీ పేర్కొన్నారు. జిల్లాలో పదవతరగతి పరీక్ష ఫీజు కోసం ప్రభుత్వం రూ.125లు వసూలుచేయాలనే నిబంధన విధించింది. అయితే జిల్లాలో కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి రూ.1000ల నుంచి రూ.1500లు వసూలుచేస్తునా ్నరు. ఏ ఒక్క తల్లిదండ్రులకు వసలూచేసిన రసీదు ఇవ్వడం లేదు. దోపిడికి పాల్పడుతున్న ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖాధికారులకు నియంత్రణ లేకపోవడం విశేషం. ప్రైవేట్ పాఠశాలలపై తనిఖీలు చేపట్టాలని అక్రమ వసూళ్ళకు పాఠశాలల గుర్తింపు రద్దుచేయాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈసందర్భంగా డిఇఓ అనురాధకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో దస్తగిరి, నవీన్, అజీత్, నాని, శ్యామ్, అనిల్, హరి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కాలినడక యాత్ర జయప్రదం చేయండి

**వెల్దుర్తి,డిసెంబర్7,ప్రభాతవార్త :** రైతురక్షణ కాలినడక యాత్రను జయ ప్రదం చేయాలని సిపిఐ జిల్లాసహాయకార్యదర్శి రసూల్,ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నక్కిలెనిన్‌బాబు అన్నారు.స్థానిక సిపిఐ కార్యాలయంలో బుధవారం మండల సిపిఐ కార్యదర్శి టి.క్రిష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అధికవర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు.నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవా లని పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16 నుంచి 20వతేది వరకు జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని వారు కోరారు.ఇందుకు సంబంధించి వారు కరపత్రాలు విడుదల చేశామన్నారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి,క్రిష్ణగిరి మండలాల సిపిఐ నాయకులు క్రిష్ణ,రవిమో హన్,గిరి,బాలరాజు,మాధవక్రిష్ణ,చిన్నమాదులు,డి.రాజు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అశయాలను కొనసాగిద్దాం

–బడుగు బలహీనవర్గాల అభ్యున్నతే ధ్యేయం

**నంద్యాల విద్య, డిసెంబరు 7, ప్రభాతవార్త:** దళితుల అశాజ్యోతి ఈనాడు దళితులంతా సమాజంలో భాగమై విద్యఉద్యోగాలు సాధించడంలో అంబేద్కర్ రాజ్యాంగమే స్పూర్తిదాయకమని గ్రామసర్పంచ్ కడియం మౌనిక పేర్కొన్నారు. బుదవారం మండలంలోని చాబోలు గ్రామంలో రైల్వేస్టేషన్ మాస్టర్ వెంకట్రాది దొరస్వామి, కాయగాళ్ళ యోహన్, తిమోతి, మాలె జకరయ్య, మాలె రవి, టీచర్ శ్రీనుల అధ్వర్యంలో అంబేద్కర్ అశయాల కోసం ప్రతే ్యక కార్యక్రమాన్ని దళిత కాలనీలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అనాడు రచించిన రాజ్యాంగ స్పూర్తితోనే ఈనాటి యువత అనేక మంది ఉద్యోగాలు సాధించి సమాజంలో అందరిలో ఒకరిగా దళితులు స్థానం సంపాదించారంటే అబేంద్కర్ పుణ్యమే అంటూ కొనియాడారు. కొన్ని సంవత్సరాల క్రితం దళితులు దీనస్థితిలో ఉండేవారిని రాజ్యాంగ స్పూర్తితో ఈనాడు రాజ్యాధికారానికి ప్రభుత్వ ఉద్యోగాలకు, అస్తికి, సమానత్వానికి, విద్యకు అందుబాటులో ఉండేవిధంగా మేలుకల్పించారని కొనియాడారు. గ్రామంలో జైబీన్ నినాదాలతో మారుమోగాయి. దళితవాసులు ప్రశాంత జీవనాన్ని కల్పించిన ఘనత అంబేద్కర్‌దేని పేర్కొన్నారు. సమావేశంలో ప్రజలు, దళితులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రైతు రక్షణ కాలినడక యాత్రను జయప్రదం చేయండి

**పత్తికొండ,డిసెంబర్7,ప్రభాతవార్త:** అధిక వర్షాలు,నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.60వేలు నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.రామచంద్రయ్య కోరారు.ఈ మేరకు రైతు రక్షణ కాలినడక యాత్ర కరపత్రాలను బుధవారం విడుదల చేశారు.ఈ సందర్భంతా ఆయన మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గం మద్దికెర నుండి కర్నూలు వరకు రైతు రక్షణ కాలినడక యాత్రను ఈనెల 16వ తేది నుండి 20వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం కర్నూలు కలెక్టరేట్ వద్ద చేపట్టే ధర్నాకు వేలాది మంది రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.రైతులు వేసిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో, అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో,నకిలీ విత్తనాలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందన్నారు .రైతులకు విత్తనాలను సరైన సమయంలో అందించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు.నకిలీ విత్తనాలను అరికట్టడంలో కర్నూలు జిల్లా వ్యవసాయాధికారులు విఫలం చెందారని ఆయన ఆరోపించారు. .రైతు రక్షణ కాలినడక యాత్రలో రైతులను సమీకరించి దశల వారిగా ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాజాసాహెబ్,తిమ్మయ్య,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిఓ నం.217ను రద్దుచేయాలి

**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 7, ప్రభాతవార్త:** బిసిలకు చిన్న, మధ్యతరగతి పరిశ్రమల ఏర్పాటుకు అందించే రాయితీలను పున:రుద్దరించాలని, బిసి స్టడి సర్కిళ్ళకు పూర్వవైభవం కల్పించాలని బిసి నేతలపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ అదేశాల మేరకు కర్నూలు పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు అధ్వర్యంలో జిల్లా కలెక్టరు కార్యాలయం నందు డిఆర్వో మల్లిఖార్జునకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈకార్యక్రమానికి నంద్యాల పార్లమెంటు టిడిపి అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, డోన్‌నియోజకవర్గ ఇన్‌చార్జీ మన్నె సుబ్బారెడ్డి ముఖ్యులుగా హాజరుకావడం జరిగింది. కార్యక్రమంలో జి నరసింహాయాదవ్, తిమ్మప్ప, రామకృష్ణ, నందిమదు, తిరుపాల్, బాబు, ఈరన్నగౌడ్, వెంకటస్వామి, రాజుయాదవ్, విజయలక్ష్మీ, కిట్టు, రామాంజనేయులు, పసుపతి ప్రభాకర్, హయత్‌బీ, అశాలత తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**బేతంచెర్ల,డిసెంబర్7,ప్రభాతవార్త:** బేతంచెర్ల పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాల,బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి యువత నుండి విశేష స్పందన వచ్చింది.బుధవారం రెడ్‌క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ భీమశంకర్‌రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని వారన్నారు.ఒకే సంవత్సరం ఆరోగ్యవంతంగా ఉన్న ప్రతి యువకుడు రెండుసార్లు రక్తదానం చేయడం మంచిదన్నారు.రక్తదానం చేసిన వ్యక్తి ఆరోగ్యంతోపాటు అత్యవసరమైన మరో వ్యక్తికి ప్రాణం పోసినవాళ్లవుతారని ఆయన అన్నారు.ప్రతిఒక్క యువకుడు మరికొంత మందిని రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చేలా రక్తదానం పట్ల అవగాహన కల్పించాలని ఆయన కోరారు.అనంతరం 50 మంది యువకుల నుండి రెడ్‌క్రాస్ సొసైటీ సిబ్బంది రక్తాన్ని సేకరించారు.ఈ కార్యక్రమంలో ఆయా ప్రైవేట్ సంస్థల సిబ్బంది,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పగిడ్యాలలో మండల స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శలు

**పగిడ్యాల, డిశంబరు 7,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాలలో ఈనెల 12,13 తేదీలలో మండల స్థాయిలో విద్యార్థులు వైజ్ఞానిక ప్రధర్శలు ఉంటాయనీ ఎంఇఓ సుభాన్ తెలిపారు. బుధవారం మండల విద్యాధికారి కార్యాలయంలో వైజ్ఞానిక ప్రదర్శనలపై సమీక్షా సమావేశం నిర్వమించారు. నిర్వహాణ ఏర్పాట్లపై ఎంఇఓ అధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. మండలంలోని జెడ్పీపా ఠశాలలు, గురులకుల బాలికల పాఠశాల, కస్తూర్బాపాఠశాల, మోడల్‌స్కూల్ విద్యార్థులు వైజ్ఞానిక ప్రదన్శలలో పాల్గొంటారనీ వీరిలో జిల్లాస్థాయికి ఐదు ఉత్తమ ప్రదర్శనలు ఎంపిక చేయడం జరుగుతుందనీ ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో అయా పాఠశాలలకు చెందిన వారు పాల్గొన్నారు.

## పాఠశాలకు అంగన్‌వాడీ కేంద్రంకు అసౌకర్యంగా ఉన్న అరుగును తొలగించాలి



**పగిడ్యాల, డిశంబరు 7,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం పడమర ప్రాతకోట ఎస్సీకాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అవరణంలో విద్యార్థులకు గర్భిణీస్త్రీలకు అసౌకర్యంగా ఉన్న అరుగును తొలగించి నాడు నేడు పథకం ద్వారా పాఠశాలకు ప్రహరి గోడ నిర్మించాలనీ కోరుతూ బుధవారం మండల సర్వసభ్య సమావేశంలో ఎంఇఓ సుభాన్, ఈఓఅర్‌డి పుల్లయ్యకు ఎఐఎస్‌ఎఫ్ జిల్లా సహయకార్యదర్శి మహానంది అధికారులకు వినతిపత్రం సమర్పించారు. పాఠశాల అవరణంలో అరుగుపై కూర్చొని పిక్కెలఅట అడుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ మద్యం సేవించి అసభ్యకరమైన వ్యాకలు ఒకరి ఒకరు చేసుకోవడం వల్ల ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠ్యాంశాలు భోదించేందకు ఇబ్బంది కరంగావుంది కావున అరుగును తొలగించాలనీ ఎఐఎస్‌ఎఫ్ డివిజన్ కార్యదర్శి దినేష్, నాగేంద్ర అధికారులకు వివరించారు. పరిశీలించి తగిన చర్యలుతీసుకుంటామనీ ఎంఇఓ సుభాన్, ఈఓఅర్‌డి పుల్యయ్యలు తెలిపారు.

## స్వర్ణోత్సవ వేడుకలు విజయవంతం చేద్దాం

**పత్తికొండ,డిసెంబరు 7,ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే స్వర్ణోత్సవ వేడుకలు విజయవంతం చేద్దామని స్వర్ణోత్సవ వేడుకల కమిటీ ప్రభుత్వ జూనియర్ కళాశాల,ఓల్డ్ స్టూడెంట్ బ్యాంక్ రామ్మోహన్,లెక్చరర్ గోవిందరాజులు,సాయిబాబా,రాజేష్,సురేష్‌లు ఓల్డ్ స్టూడెంట్స్‌కి పిలుపనిచ్చారు. ప్రతి పూర్వ విద్యార్థికి,ప్రజలకు చేరవేయడానికి మీ అందరికి సహాయ,సహకారాలు కోరుతూ హృదయ పూర్వక ఆహ్వానం చేయడం జరుగుతుందన్నారు. కావున అందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## అంగరంగ వైభవంగా రథోత్సవం..పులకించిన భక్తజనం

**తుగ్గలి,డిసెంబరు 7,ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగనేని దొడ్డి గ్రామానికి సమీపంలోని గద్దవాలిన మహాముని కొండల్లో వెలసిన భూదేవి,శ్రీదేవి,శ్రీ ముని రంగస్వామి రథోత్సవ వేడుకలను సద్గురు శ్రీశ్రీశ్రీ నంద్యాల పక్కీరప్ప తాతయ్య స్వామి గురుకుల పీఠం ఆద్వర్యంలో ఆలయ నిర్వాహకులు శ్రీనివాసులుతో పాటు భక్తుల హర్షధ్వనుల మద్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ రథోత్సవ వేడుకలకు ఆయా గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ఆ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. గోవింద నామస్మరణతో భక్తులు స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కును చెల్లించుకున్నారు. ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కళాశాల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి



**కర్నూలు విద్య, డిసెంబరు 7, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి సోమన్న పిలుపునిచా ్చరు. బుధారం కళాశాల నూతన కమిటీ ఏర్పాటులో భాగంగా మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులకి ఇప్పటికే అడ్మిషన్లు చాల లేట్ అయ్యాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని డిగ్రీ విద్యను నాశనం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు కొనసాగించి విద్యను పూర్తిగా కాశాయికరణ చేస్తున్నారని దానిని మనందరం కలిసి పోరాటం చేసి పూర్తిగా వ్యతిరేకంగా ఉద్యమించాలని వారు పిలుపునిచా ్చరు. ఈసమావేశంలో ఏఐఎస్‌ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్,మునిస్వామి, కోశాధికారి అశోక్, బన్నీ తదితరులు పాల్గొన్నారు. కళాశాల నూతన కమిటీ ఎన్నిక: సమావేశ అనంతరం కళాశాల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఏఐఎస్‌ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, మునిస్వామిలు తెలిపారు. అధ ్యక్షులుగా వెంకటేష్, కార్యదర్శిగా మాబాష, అఫీస్ బేరర్స్‌గా కృష్ణ, అమర్నాధ్, రవీంధ్ర, శాంతిరాజ్, నవీన్, శ్రీనివాసులతో పాటు 29 మందిని నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## బీసీలపై దాడులు చేస్తూ బీసీ గర్జనలా ?

బీసీల జోలికి వస్తే తాటతీస్తాం – యాదవ సంఘాల జేఏసీ

**కర్నూలు, డిసెంబర్ 07, ప్రభాతవార్త :** బీసీలపై దాడులు చేస్తూ బీసీ గర్జన పేరుతో సభలు నిర్వహించడం వైసిపి ప్రభుత్వానికి సిగ్గుచేటని యాదవ సంఘాల జేఏసీ నేతలు బీసీ సంఘాల నేతలు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పుంగనూరులో రామచంద్ర యాదవ్ పై దాడిని నిరసిస్తూ యాదవ సంఘాల జేఏసీ నేతలు బీసీ సంఘాల నేతలు పెద్ద ఎత్తున కర్ణాకర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదవ సంఘం నాయకులు పీజీ నరసింహులు యాదవ్, అయ్యన్న యాదవ్, శేషు ఫణి యాదవ్ లో మాట్లాడుతూ బీసీల పైన దాడులు చేస్తూ బీసీ గర్జనలు పేరుతో బీసీలకు న్యాయం చేస్తున్నామంటూ చెప్పుకోవడం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు. రాజకీయ హత్యలు పెరిగిపోయాయని రాష్ట్రంలో ప్రజల మానప్రాణ ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని ఇది వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన బంపర్ ఆఫర్ అని ఎద్దేవా చేశారు. ఇలాంటి ప్రభుత్వం ఇలాంటి ప్రభుత్వంలో ఉన్న మంత్రులు కేవలం తమ స్వార్థ ప్రయోజనాల కోసం మంత్రి పదవులు అడ్డుపెట్టుకొని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయక చేసే వారిని చేయనివ్వక అడ్డుపడటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పుంగనూరు నియోజకవర్గంలో రామచంద్ర యాదవ్ మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకుంటున్నారన్న ఆక్కసు తో ఆయనను అక్రమ అరెస్టులు చేసి ఇంట్లో నిర్భందించి, రాత్రి 200 మంది వైసీపీ గుండాలు పోలీసుల సమక్షంలోనే పుంగనూరు రామచంద్ర యాదవ్ ఇంటిపై దాడి చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ఇలాంటి ప్రభుత్వం ప్రజలకు అవసరమా రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా యాదవ, బీసీ సంఘాలు పనిచేస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ మహిళ సంఘం నాయకురాలు రాజేశ్వరి, మహేష్ నాయుడు ప్రభాకర్ యాదవ్, తిక్కన్న యాదవ్ నాగజ్యోతి, యాదవ్, శ్రీరామ్ యాదవ్, గజేంద్ర యాదవ్ సింధు నాగేశ్వరరావు యాదవ్, రాధాబాయి తదితరులు పాల్గొన్నారు.

